క్లుప్తంగా

30న కథల పోటీలు

మైలవరం: తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్, జిల్లా ధార్మిక కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30న కథల పోటీలు నిర్వహిస్తామని ప్రోగ్రామ్ అసిస్టెంట్ సి.వి.కె.ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామాయణ, భారత, భాగవతాది పురాణ ఇతిహాసాలు, ఉపనిషత్తుల నుంచి నీతి ప్రబోధాత్మక కథలను చెప్పాలని పేర్కొన్నారు. విజయవాడ ఏలూరు రోడ్డులోని లయన్స్ క్లబ్ ఆఫ్ విజయావాడ ఈస్ట్ కార్యాలయంలో ఆ రోజు ఉదయం 9 గంటలకు 'కథ చెపుతారా.. ఊ కొడతాం' శీర్షికన కథల పోటీలు జరుగుతాయని వివరించారు. పదేళ్ల లోపు బాలబాలికలకు ఒక విభాగంలో, 11 నుంచి 15 ఏళ్ల లోపు వారు మరో విభాగంలో పాల్గొనాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామని, ధార్మిక మండలి సభ్యులు వి. బాలాజీ ప్రసాద్, బొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



జి.కొండూరు: బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ మాధవి అన్నారు. బాలల కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అధికారులు, సిబ్బంది పాత్ర కీలకమని పేర్కొన్నారు. కవులూరు గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలను ఆమె గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతను, రికార్డులు, ఐరన్ మాత్రలు, ప్రభుత్వ యాప్‌లు వంటి అంశాలను పరిశీలించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీకల్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



విస్సన్నపేట: లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్, ఆంధ్ర హాస్పిటల్ సహకారంతో స్థానిక లయన్స్ క్లబ్ మల్టీసర్వీస్ కమ్యూనిటీ హాలులో గురువారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆంధ్ర హాస్పిటల్, దుహిత డెంట్ హాస్పిటల్, షైన్ ఆర్థో హాస్పిటల్ వైద్యులు 220 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్, క్లబ్ సీనియర్ సభ్యుడు కుక్కడపు ప్రసాదరావు ప్రారంభించారు. స్పాన్సర్లు జి.హనుమంతరావు, కె.ప్రసాదరావు, క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సెక్రటరీ డాక్టర్ శ్రీనివాసరావు, ట్రెజరర్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు సహకరించాలి



తిరువూరు: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా పరిశీలన కోసం శుక్రవారం నుంచి ఇంటింటి సర్వే నిర్వమిస్తామని తిరువూరు నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ సురేష్‌బాబు తెలిపారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా అప్‌డేట్ చేయడానికి ఈ సర్వే చేపట్టినట్లు వెల్లడించారు. ఇంటింటి సర్వేకు ఓటర్లు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యేల పరామర్శ

విస్సన్నపేట: మండలంలోని తాతకుంట్ల పంచాయతీ మిట్టగూడెం గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు మేడా తిరుపతిరావు సోదరుడు మేడా వెంకటేశ్వరరావు (డీలర్) ఇటీవల మృతి చెందగా గురువారం పెద్దకర్మ నిర్వహించారు. ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పాల్గొని వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళ్లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. గృహ నిర్మాణశాఖ ఎస్ఈ భూక్యా చిన్న తండ్రి భూక్యా బిక్షం ఇటీవల మృతి చెందగా వేమిరెడ్డిపల్లి తండాలో ఆయన పెదకర్మ గురువారం జరిగింది. తిరువూరు, నూజివీడు ఎమ్మెల్యేలు రక్షణనిధి, మేకా వెంకటప్రతాప్ అప్పారావు, ఏపీ కో ఆపరేటివ్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి పాల్గొని భూక్యా చిన్నా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ శివబాజీ, మండల బీసీసెల్ అధ్యక్షుడు పి.రమేష్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు నెక్కళపు సుబ్బారావు, శివయ్య, భూక్యా రాము పాల్గొన్నారు.

అర్హుల సంక్షేమమే జగనన్న సురక్ష లక్ష్యం

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి



తాతకుంట్లలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి, స్థానిక ప్రజాప్రతినిధులు

తాతకుంట్ల (విస్సన్నపేట): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. విస్సన్నపేట మండలంలోని తాతకుంట్ల గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష శిబిరం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ.. ఎవరికైతే అర్హత ఉన్నా, సంబంధిత సర్టిఫికెట్లు లేక సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి, వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించి, లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ అమలు చేయని విధంగా కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతోనే సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని వివరించారు. గతంలో ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేని గుర్తుచేశారు. నేడు ఆ పరిస్థితి లేకుండా గ్రామ సచివాలయాల్లోనే సర్టిఫికెట్లు అందుతున్నాయని తెలిపారు. ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ల మండల కన్వీనర్ శివబాజీ, కేడీసీసీబీ డైరెక్టర్ రాణి, విస్సన్నపేట సర్పంచ్ నాగమల్లేశ్వరి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ఎంపీటీసీ సభ్యుడు మేడా తిరుపతిరావు, నాయకులు కాలీషా, ప్రకాష్, కుటుంబరావు, మేడా శ్రీనివాసరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

972 సర్టిఫికెట్ల పంపిణీ

గంపలగూడెం: మండలంలోని దుందిరాలపాడు, ఊటుకూరు-2 సచివాలయాల్లో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాల్లో లబ్ధిదారులకు 972 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. దుందిరాలపాడులో సర్పంచ్ బంకా బాబురావు, ఎంపీటీసీ సభ్యులు టి.వెంకట్రావమ్మ, ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి 576 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఊటుకూరు-2 సచివాలయంలో సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మేరి శాంతి, ప్రత్యేక అధికారి నాగరాజు, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి 396 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు రాంబాబు, ఈఓపీఆర్డీ బాబురావు, ఎంఈఓ నరసింహారావు పాల్గొన్నారు.

పేదరికంలేని సమాజమే లక్ష్యం

జి.కొండూరు: పేదరికంలేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతోందని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. మండలంలోని కట్టుబడిపాలెం, చెవుటూరు



తిరువూరులో జగనన్న సురక్ష క్యాంపులో ధ్రువపత్రాలు జారీచేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



గంపలగూడెం మండలం దుందిరాలపాడులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కాజా బ్రహ్మయ్యతో కలిసి ఎంపీపీ పాల్గొని లబ్ధిదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. సర్పంచ్‌లు దొంతాల సత్యవతి, పిన్నబోయిన శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు చెన్నూరు భారతి, పుప్పాల సుబ్బారావు, తహసీల్దార్ రోహిణీదేవి, ఎంపీడీఓ అనూరాధ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి సూచించారు. తిరువూరు 14, 15 వార్డు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. పలువురు అర్జీదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకుండా ప్రజలకు కావాల్సిన 11 రకాల ధ్రువ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమంలో పంపిణీచేస్తున్నామని తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, పసుపులేటి శేఖర్‌బాబు, తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, ఏరువ ప్రకాష్‌రెడ్డి, పరసా సత్య



జి.కొండూరు మండలం కట్టుబడిపాలెంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నారాయణ, మూడు దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు చలమాల సత్యనారాయణ, వేణుబాబు, గుంటూరు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష

తిరువూరు: మండలంలోని రెండు గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. వావిలాలలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తహసీల్దారు సురేష్‌బాబు పాల్గొని పలువురు లబ్ధిదారులకు 11 రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ముష్టికుంట్లలో ఎంపీపీ గద్దల భారతి, ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు 936 మందికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు



చాట్రాయి మండలం, కొత్తగూడెంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్

నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

చాట్రాయి: ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్నారని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన ప్రసంగించారు. పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలలకే సంక్షేమ పథకాల పేరిట వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కరించారని తెలిపారు. టీడీపీ పాలనలో పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు అందేవని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్ జగన్‌హన్‌రెడ్డికే దక్కుతుందని స్పష్టంచేశారు. అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి, వారికి మేలు చేసేందుకే జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం 450 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, సర్పంచ్ చల్లగుళ్ల వెంకటేశ్వరావు, సోమవరం సర్పంచ్ శోభన్‌బాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చల్లగుళ్ల జగన్‌మోహనరావు, మండల ప్రత్యేకాధికారి నెహ్రూబాబు, తహసీల్దార్ విశ్వనాథరావు, ఎంపీడీఓ దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు. చాట్రాయి మండలంలోని నరసింహారావుపాలెం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు జగనన్న సురక్ష శిబిరం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి నెహ్రూబాబు తెలిపారు.

లబ్ధిదారులకు నూరుశాతం ప్రయోజనం

ముసునూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో లబ్ధిదారులకు నూరు శాతం ప్రయోజనం కలుగుతుందని



ముసునూరులో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి పేర్కొన్నారు. ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన ముసునూరు గ్రామంలోని సచివాలయం-1 వద్ద గురువారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 520 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జగనన్న సురక్ష గ్రామ శిబిరం గుర్తుగా ప్రాంగణంలో అధికారులతో కలసి కొబ్బరి, మామిడి మొక్కలు నాటారు. సర్పంచ్ కె.విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు చీలి లక్ష్మీఅర్లప్ప, తులిమెల్లి కృష్ణకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు, తహసీల్దార్ దాసరి సుధ, డీటీ ఎమిలీ కుమారి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, వ్యవసాయాధికారి మధుమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అడవినెక్కలంలో జగనన్న సురక్ష

ఆగిరిపల్లి(నూజివీడు): రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అడవినెక్కలం గ్రామస్తులకు వివిధ పథకాల ద్వారా రూ.13.50 కోట్లు అందజేసిందని జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు తెలిపారు. మండలంలోని అడవినెక్కలంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 650 సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటరత్నం, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎంపీడీఓ పి.శంకర్‌రావు, మాజీ సర్పంచి మొక్కపాటి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ కొల్లిపర ఝాన్సీ, నెక్కలం గొల్లగూడెం సర్పంచ్ లింగవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాల పరిశీలన



జి.కొండూరు: మండల పరిధిలోని పినపాక గ్రామంలో ఎల్‌ఈడీ వీధి దీపాలను పంచాయతీరాజ్ శాఖ డెప్యూటీ కమిషనర్ సుధాకర్, డీపీఓ జయచంద్రగాంధీ గురువారం పరిశీలించారు. వీధి దీపాలుగా ఎల్‌ఈడీ బల్బులు అమర్చినప్పటికీ కరెంటు బిల్లులు అధికంగా రావడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఈ విజిట్ నిర్వహించనట్లు ఎంపీడీఓ అనూరాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రెడ్డిగూడెం: మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెడ్డిగూడెం ఎస్‌ఐ ఎస్.శ్రీను సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులు పొలాల్లోకి, కరెంటు బోర్ల దగ్గరికి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పొలాల్లో పాము కాటుకు గురవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన అవసరం

నందిగామ: రైతులు పంట సాగు సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వనరుల కేంద్రం డెప్యూటీ డైరెక్టర్ మాధవీలత అన్నారు. మండలంలోని గొల్లమూడి రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతులకు పలు రకాల పంటల సాగులో మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలోని పత్తి, మొక్కజొన్న పంటలతోపాటు వరి నారుమళ్లను పరిశీలించారు. మొక్కజొన్నలో వచ్చే కత్తెర పురుగు నివారణకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకా రమే మందులను పిచికారీ చేయాలన్నారు. పత్తిలో గులాబీ



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

పురుగు నియంత్రణకు, వరి నారుమళ్లలో యాజమాన్యంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖాధికారులు మోనిషా, శ్రీనివాస్, ఖాసీం పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై కేంద్ర బృందం పరిశీలన

జి.కొండూరు: మండల పరిధి జి.కొండూరు, గడ్డమణుగు గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య చర్యలను స్వచ్ఛభారత్ మిషన్ రిసోర్స్ పర్సన్లు సుధీర్, నవీన్‌తో కూడిన కేంద్ర బృందం గురువారం పరిశీలించింది. మరుగుదొడ్లు, వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ నిర్వహణ, చెత్త సేకరణ, డ్రైయిన్లలో పూడికతీత, బ్లీచింగ్ చల్లించడం వంటి అంశాలను బృంద సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనూరాధ పాల్గొన్నారు.

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

జగ్గయ్యపేట అర్బన్: స్థానిక పోస్టాఫీసు రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గురువారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఎక్బాల్ బాషా, కాశి కిషోర్,దువ్వల రామకృష్ణ, ఎస్‌ఐ రామారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

ముండ్లపాడు(పెనుగంచిప్రోలు): ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జెడ్పీటీసీ సభ్యురాలు పూట్ల నాగమణి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేసి ఉద్యోగోన్నతిపై ఎంఈఓగా విజయవాడ రూరల్‌కు బదిలీ అయిన అజ్మీరు సూరిబాబును పాఠశాల ఆవరణలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం కార్పొరేట్‌కు దీటుగా తీర్చి దిద్దుతోందన్నారు. అందుకు అనుగుణంగా బోధన జరగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి లావణ్య, ఎంపీపీ మార్కపూడి గాంధీ, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు రవికుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు కూచి విష్ణు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

సమగ్ర ఓటరు సర్వేకు సహకరించాలి

నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

నూజివీడు: ఎన్నికల సంఘం ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర ఓటరు సర్వేకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ కోరారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో సబ్ కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వచ్చి సర్వేను నిర్వహిస్తారని, రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని సూచించారు. ఈ సర్వేలో భాగంగా 2024 జనవరి ఒకటో తేదీకి 18 ఏళ్లు నిండనున్న వారితో పాటు ఇప్పటికే 18 ఏళ్లు వయస్సు నిండిన వారికి కూడా ఓటు హక్కు కల్పిస్తామని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు, నకిలీ ఓట్లను గుర్తించడం, చనిపోయిన వారి ఓట్లు తొలగించడం, వందేళ్ల వయసు పైబడిన వారిని గుర్తించడం, ఒకే డోరు నంబరుపై పదుల సంఖ్యలో ఉన్న ఓట్లను పరిశీలించడం, సర్వీసు ఓటర్లు, ఎన్ఆర్ఐ ఓటర్ల వివరాలను సరిచేయడం వంటివి చేస్తారని వివరించారు. ఒక బూత్‌లో సరాసరి 1,500 ఓట్లకు మించి ఉంటే నూతన బూత్ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తామన్నారు. ఓటరు జాబితాలో పేర్లు లేకపోయినా, తప్పులున్నా, బూత్‌లు మారినా సరిచేసుకోవచ్చని సూచించారు. పేర్లు, నియోజకవర్గాలు, చిరునామా తదితర మార్పులు చేర్పులు చేస్తామని తెలిపారు.



రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను వారి అభీష్టం మేరకు ఏ ప్రాంతంలో ఉంచాలో కనుక్కొని ఆమేరకు చేర్పులు, మార్పులు చేస్తామన్నారు. పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ ఒక కుటుంబంలోని ఓట్లన్నింటిని ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చూడాలన్నారు. డబల్ ఎంట్రీలను, చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని సూచించారు. మునిసిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి తహసీల్దార్లు డి.వి.ఎస్. యల్లారావు, దాసరి సుధ, విశ్వనాథం, ఉదయ్ భాస్కర్, మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, వైఎస్సార్ సీపీ పట్టణ, ఆగిరిపల్లి మండల అధ్యక్షులు శీలం రాము, పల్లగాని నరసింహారావు, సీపీఎం నాయకుడు జి.రాజు, సీపీఐ నాయకుడు బత్తుల వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ముసునూరి రాజా, బీజేపీ నాయకుడు మాగంటి వాసు తదితరులు పాల్గొన్నారు.

తోలుకోడు సొసైటీ అధ్యక్షుడిగా జగదీష్ బాధ్యతల స్వీకరణ

మైలవరం: మండలంలోని తోలుకోడు సొసైటీ రైతులకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా తోడ్పడుతుందని సొసైటీ అధ్యక్షుడు కమదన జగదీష్ భరోసా ఇచ్చారు. సొసైటీ అధ్యక్షుడిగా జగదీష్ గురువారం సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి రైతుకూ సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఎరువులు, విత్తనాలు, మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ జె.రూబేను, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు



బాధ్యతలు స్వీకరించిన జగదీష్‌తో నాయకులు

బి.శ్రీనివాసరావు, సర్పంచ్ ఓబులురెడ్డి దుర్గారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మాదు రామారావు, మాజీ సర్పంచ్ ఎలీషారావు, ఉప సర్పంచ్ ఇంకొల్లు చంటి, సొసైటీ సూపర్‌వైజర్ రామకృష్ణ, సీఈఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

జి.కొండూరు: వైద్యుల సిఫార్సు లేకుండా మెడికల్ షాపుల్లో మత్తు కలిగించే మందులను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ ధర్మరాజు హెచ్చరించారు. మండలంలోని మెడికల్ షాపుల నిర్వాహకులు, ఆర్‌ఎంపీ డాక్టర్లకు స్థానిక పోలీసుస్టేషన్‌లో యాంటి డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మత్తు మందుల విక్రయాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ధర్మరాజు

ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వ రాయితీ

నూజివీడు: కూరగాయలు, పండ్ల తోటలు, పూల తోటలు సాగుచేసే రైతులకు ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా పలు రాయితీలు ఇస్తున్నామని ఉద్యానశాఖ అధికారి రాజులపాటి హేమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కూరగాయలు పండించే రైతులకు హైబ్రీడ్ కూరగాయల విత్తనాల పథకంలో భాగంగా ఒక హెక్టారుకు రూ.3 వేలు, శాశ్వత పందిర్ల పథకంలో రూ.లక్ష రాయితీ ఇస్తామన్నారు. పండ్ల తోటల విస్తీర్ణ పథకంలో భాగంగా మామిడి, జామ, నిమ్మ, జీడి మామిడి పంటలు వేసుకునే రైతులకు మొక్కలు, ఎరువుల నిర్వహణకు మూడేళ్ల పాటు, అరటి, బొప్పాయి తోటలకు రెండేళ్ల పాటు 50 శాతం రాయితీ వర్తిస్తుందని వివరించారు. పూల తోటలను సాగు చేసే రైతులకు పూలతోటల విస్తీర్ణ పథకం కింద ఒక హెక్టారుకు రూ.16 వేల రాయితీ అందుతుందని తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జగ్గయ్యపేట అర్బన్: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన స్వగృహంలో వడ్డెరలకు మంజూరైన రూ.30 లక్షల రుణాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర సొసైటీని రిజిస్టర్ చేయించుకుని ఎనిమిదేళ్లుగా అందులో సభ్యులుగా కొనసాగుతూ నేడు ఒక్కొక్కరూ రూ.లక్ష చొప్పున 30 మంది రూ.30 లక్షలు పంచుకోవటం అభినందనీయమన్నారు. ఇచ్చిన రుణాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మరింత పెద్ద మొత్తంలో రుణ పరపతి పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, లబ్ధిదారులు ఉదయభానును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మైనింగ్ కార్పొరేషన్ డైరక్టర్ బత్తుల రామారావు, మార్నెళ్ల అమ్మిరెడ్డి సత్యనారాయణరెడ్డి ట్రస్ట్



లబ్ధిదారులకు నగదు అందజేస్తున్న ఉదయభాను

చైర్మన్ మార్నెళ్ల పుల్లారెడ్డి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు పూట్ల నాగేశ్వరరావు, మండల శ్రీనివాస్‌గౌడ్, ట్రేడ్ యూనియన్ నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, పార్టీ జిల్లా బీసీ ఉపాధ్యక్షులు కుంచపు నారాయణ, ఏఎంసీ డైరక్టర్ తమ్మిశెట్టి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.